ప్రజాశక్తి
శనివారం 6 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

రేపు జగన్ బస్సు యాత్ర

- దొనకొండ అడ్డరోడ్డులో ఎన్నికల బహిరంగసభ
- నేటి రాత్రికే జిల్లాలోకి ప్రవేశం..
- జువ్విగుంట వద్ద రాత్రికి బస

జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న బాలినేని, చెవిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'మేమంతా సిద్ధం' పేరుతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్ర శనివారం రాత్రికి జిల్లాలోకి ప్రవేశించనుంది. ఆయన కావలి నుంచి శింగరాయకొండ మీదుగా కందుకూరు నియోజకవర్గంలో ప్రయాణిస్తూ పొన్నలూరు సమీపంలోని జువ్విగుంట వద్ద కందుకూరు-కనిగిరి రహదారి పక్కన రాత్రికి బస చేస్తారు. అక్కడ నుంచి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు బస్సుయాత్ర ప్రారంభమై కనిగిరి మీదుగా చినారకట్ల జంక్షన్.. అక్కడ నుంచి దొనకొండ రోడ్డుకు వరకు సాగుతోంది. మార్కాపురం-దొనకొండ అడ్డరోడ్డు వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సిఎం జగన్ రాక సందర్భంగా కొండపి, కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల అభ్యర్థులు, జిల్లా నేతలు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. జిల్లాలోకి స్వాగతంతో పాటు రాత్రికి బస కూడా మంత్రి ఆదిమూలపు సురేష్ ఉన్న కొండపి నియోజకర్గంలోనే ఉన్నాయి. బస్సు యాత్రలో భాగంగా దొనకొండ అడ్డరోడ్డు వద్ద జరిగే బహిరంగసభకు జనసమీకరణ ఏర్పాట్లపై దృష్టి సారించారు. భారీ సంఖ్యలో అక్కడకు చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి సిఎం సభకు కార్యకర్తలను తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పొదిలిలో శుక్రవారం నాడు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి బాస్కరరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఏర్పాట్లపైనే ▶ 2లో

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

బిజెపికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి మద్దతుగా నిలబడుతున్న పార్టీలని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. సిపిఎం రేపల్లె కార్యాలయంలో జరిగిన పార్టీ సభ్యులు, సానుభూతిపరులు జనరల్ బాడీ సమావేశం సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. సమావేశంలో డి.రమాదేవి మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తూ.. ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ఓడించాలన్నారు. దేశంలో ప్రజల హక్కులను హరిస్తూ.. మతం పేరుతో ప్రజలను విడగొట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంట గ్యాస్, విద్యుత్, చెత్త పన్ను, ఇంటి పన్నుల పెంపు పాపం బిజెపి, వైసిపి ప్రభుత్వాలదేనన్నారు. బిజెపితో జతకట్టి తెలుగు దేశం, జనసేనలు ఈ పాపంలో వాటాదారులు అయ్యాయన్నారు. బిజెపి నమ్మకద్రోహాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాలన్నారు. సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌కు, అమరావతి ▶ 2లో

మాట్లాడుతున్న దామచర్ల

అత్యధిక మెజారిటీ కోసం కృషి

8లో ▶

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

డీ హైడ్రేషన్‌కు గురికావొద్దు..

చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

8లో ▶

హక్కుల కోసం పోరాడాలి

- కెవిపిఎస్ జిల్లా కమిటీ పిలుపు
- బాబూ జగ్జీవన్‌రామ్‌కి ఘన నివాళి

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

హక్కుల కోసం అడుక్కోవటం కాదని, పోరాడి సాధించుకోవాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు పేర్కొన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ అనేక రకాల కుల వివక్షను ఎదిరించి ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడారని చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలకు వ్యతిరేకంగా కుల వివక్ష, సాంఘిక వివక్షపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం తొలి ఉప ప్రధానిగా ఎన్నికవడం ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. భారత కేంద్ర కార్మిక మంత్రిగా పని చేస్తూ కార్మికులు, వారి సంక్షేమం కోసం అనేక చట్టాలు చేశారన్నారు. 1986 జులై 6న అనారోగ్యంతో బాబూ జగ్జీవన్‌రామ్ మరణించారన్నారు. నేడు దేశంలోని దళితులు చాలా క్లిష్టమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, మతోన్మాద బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తున్నారని పేర్కొన్నారు. బాబూజగ్జీవన్‌రామ్ చెప్పినట్లు హక్కుల కోసం అడుక్కో కుండా, పోరాడి సాధించుకోవాల్సిన బాధ్యత దళితులపై ఉందని తెలియజేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా దళితులు అభివద్ధి అయ్యేందుకు అవకాశం ఉన్న పథకాలను ఎత్తివేస్తూ దుర్మార్గమైన చర్యకు ఒడిగడుతున్నాయన్నారు. ఇందుకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో దళితులంతా ఐక్యమై పోరాడాలని తెలియజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వి. మోజేష్ పాల్గొన్నారు.

బిజెపికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతానికి మోడీ సర్కార్ తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్, మోడీ జతకట్టి పన్నులు, ధరల భారాలు ప్రజలపై మోపారన్నారు. ప్రజలకు అండగా కమ్యూనిస్టులు, ఇండియా వేదిక పార్టీలు నిలబడతాయన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం సిపిఎం మాత్రమే చేస్తోందని, ప్రజాఉద్యమాలను బలపరచాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయకులు కె.గోపి, కెవి.లక్ష్మణరావు, వై.కిషోర్, కె.ఆశీరాదం, వి.మావో, ఎం.చంద్రం, ఎన్.శివశంకర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: గడిచిన పదేళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం 45 శాతం పెరిగిపోయిందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ మోడీ స్నేహితులకు, గుజరాతీయులకు అప్పగించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు. సిపిఎం కొల్లూరు కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా రమాదేవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించటానికి ప్రతిపక్షాలన్నీ ఏకమై ఇండియా వేదికగా ఏర్పడి పోటీ చేస్తున్నాయని, అందుకు ప్రజలంతా సహకరించి బిజెపిని ఓడించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని బిజెపిని ప్రశ్నించాల్సిన ప్రాంతీయ పార్టీలు దానికి తొత్తుగా మారాయన్నారు. ఇలాంటి పార్టీలను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా సిపిఎం రూపొందించిన మేనిఫెస్టోలో ఆవిష్కరించారు.

తొలుత బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి.. నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కపానందం, సిపిఎం వేమూరు మండల కార్యదర్శి బి.అగస్టీన్, మండల కార్యదర్శి టి.సురేష్, భట్టిప్రోలు మండల కార్యదర్శి జె.సుధాకర్, నాయకులు బి.సుబ్బారావు, ఎం. సత్యనారాయణ, బి.నాగమల్లేశ్వరరావు, డి.సత్యనారాయణ, వేములపల్లి వెంకటరామయ్య, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హజరత్తయ్యకు పురస్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన సాహితీవేత్త, వ్యాయామ ఉపాధ్యా యుడు పిల్లి హజరత్తయ్య అరుదైన పురస్కారం అందు కున్నారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు (భారతీయ భాషా సంస్థ), (విద్యా మంత్రిత్వశాఖ మరియు ఉన్నత విద్యా శాఖ, భారత ప్రభుత్వం) వారు ఘనంగా సత్కరించారు. క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా నెల్లూరులో శుక్రవారం నిర్వహించిన జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో కవితా గానం చేసిన పిల్లి హజరత్తయ్యను ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్ర సంచాలకులు ఆచార్య డాక్టర్ మాడభూషి సంపత్ కుమార్ సన్మానించారు. భారతీయ భాష సంస్థ నుంచి అరుదైన పురస్కారం అందుకున్న హజరత్తయ్యను పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

పురస్కారం అందుకుంటున్న పిల్లి హజరత్తయ్య

పోలీసు కవాతు

ప్రజాశక్తి- వేటపాలెం

మండల పరిధిలోని లక్ష్మీపురం, అక్కయ్యపాలెం, చల్లారెడ్డి పాలెం, దేశాయిపేట, వేటపాలెం గ్రామాల్లో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి. సురేష్ మాట్లాడుతూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్యామ్యూల్, రైటర్ సీతా రామరెడ్డి, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

రేపు జగన్ బస్సుయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

చర్చించారు. దర్శిలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఏర్పాట్లపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మిగతా నియోజకవర్గాల్లోనూ ఇదే తరహాలో సమీకరణ, బస్సుయాత్ర సాగే గ్రామాల్లో సమీకరణలపై చర్చించారు. సిఎం జగన్ బస్సుయాత్రకు ఎంపిక చేసిన కొన్ని వర్గాలను తరలించడం, కొన్ని పాయింట్లలో సిఎం జగన్ ప్రత్యేకంగా కలిసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సుయాత్రలో వృద్ధులు, పిల్లలు, మహిళలను ఆయన కొన్నిచోట్ల దిగి కలిసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదేమైనా రోజంతా సిఎం జగన్ జిల్లాలో బస్సుయాత్రలో ప్రయాణిస్తూ ఓటర్లను కలుస్తారు. ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మేమంతా సిద్ధమేనంటూ ప్రజలతో సిఎం జగన్‌కు చెప్పించే కార్యక్రమంగా సాగుతోంది. ఆయన బహిరంగ సభలోనే ప్రసంగిస్తారు. ఇక్కడకు భారీగా పార్టీ శ్రేణులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వారంలోనే తెలుగుదేశం అధినేత చంద్రబాబు మార్కాపురంలో ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన సంగతి తెలిసిందే. వైసిపి అధినేత జగన్ కూడా పశ్చిమ ప్రాంతంలోనే బస్సుయాత్ర కొనసాగేలా రూటును ఖరారు చేశారు. సిద్ధం సభ అద్దంకి వద్ద జరగ్గా ఈ ప్రాంత నియోజకవర్గాల నుంచి సభకు భారీగా తరలివెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పశ్చిమానికి మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర, బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభ అనంతరం సిఎం జగన్ వినుకొండ వెళతారు.

KANAKADURGA FINANCE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచీలు: Opp.చందమామ హోటల్ లేన్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు. • బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201 • #6/97&98, వార్డు నెం.6, ఎన్టీఆర్ విగ్రహం, నాయుడు వీధి, దొర్నాల బస్టాప్ వద్ద, మార్కాపురం. ఫోన్: 9492934845 D.no:2-14-26, Near Chatrapati Sivaji Statue, Devi Theater Road, Kavali -524201, PH No: 9573111796

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1149.43 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole, AP-523001 నందు వేలం వేయ బడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్

KANAKADURGA FINANCE LIMITED D.No:37-1-175(2), Opp: CHUNDURI PETROL BUNK, Aadanki Bus Stand, Ongole , AP- 523001 CONTACT PERSON, AREA MANAGER, KHASIM SAIDA-80741-88735

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 63/2008

ముప్పల్లి కృపారాణి వగైరాలు ....వాదులు

V/s

అమ్మనబ్రోలు కోటమ్మ (Died) వగైరాలు ... ప్రతివాదులు

టు

D7) అమ్మనబ్రోలు బుజ్జి, తండ్రి లేటు ప్రభాకర్‌రావు RLపురం పోస్టు,చీమకుర్తి మండలం, ప్రకాశంజిల్లా

D8) అమ్మనబ్రోలు చైతన్య తండ్రి ప్రభాకర్ రావు R/o బోడవాడ గ్రామం, H/o మరిచెట్లపాలెం గ్రామం,చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

D9) అమ్మనబ్రోలు దుర్గ, తండ్రి లేట్ ప్రభాకర్ రావు, R/o మర్రిచెట్లపాలెం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాదులు దావా పరిహారం కోరి మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా తేదీ: 22-04-2024 ఉన్నది. మీరు తేదీ :22-04-2024 ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మా నించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేదీ : 22-04-2024

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వేరేశ రమణారెడ్డి
వాది తరపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9441275441

దావా సమను

ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 23/2016

పేర్ల మోహనరావు వగైరాలు ... వాదులు

వర్సెస్

బీజాపూరి శాంత వగైరాలు ... ప్రతివాదులు

To

D19) లక్కం రాజు సిద్ధప్పరాజు S/o సురపరాజు D.No: 7-813/17,సమతానగర్ 1 వలైన్ ఒంగోలు.

D23) కొట్టె వెంకట్రావు,S/o వెంకటేశ్వర్లు, D.No.8-446C, నిర్మల్ నగర్ ఒంగోలు.

D24)అల్లూరి కమలమ్మ W/o కృష్ణంరాజు, D.No :7-43, సున్నంబట్టివీధి, కర్నూలు రోడ్డు ఒంగోలు.

D27) నల్లూరి బాలాజీ సింగ్, S/o రఘురాంసింగ్ D.No:16-1-28/2, బొందిలి వారివీధి, బండ్లమిట్ట ఒంగోలు.

D28) ప్రతిమ పద్మావతి W/o రాజేంద్రప్రసాద్ D.No .37-1-383-74, ఇందిరాకాలనీ,అంబేద్కర్ భవన్ దగ్గర, ఒంగోలు.

D29) మేరె బోయిన రమేష్, S/o రంగనాయకులు, సోనియా గాంధీ నగర్, 1 వ లైన్, ఒంగోలు.

D30) కోడె శ్రీనివాసరావు, S/o సుబ్బారావు,D.No:11-1-20 జమేదార్ వీధి, నియర్ PVR గర్ల్స్ హైస్కూల్, గంటాపాలెం, ఒంగోలు.

పై నెంబర్ లో ని వాదులు దావా షెడ్యూల్ ఆస్తులకు స్వాధీనసుభవములకు అడ్డు ఆటంకములు కొలుగచేయకుండా మీ వగైరాలపై పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారముల నిమిత్తం దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 22-04-2024కి వాయిదా వేసినారు వాయిదా రోజన ఉదయం గం 10.30 నిమిషాలకు పైకోర్టులో స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షముందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యం.అజయ్ బాబు,
జి.రామమూర్తి,
వై.మౌనిక,
వాదుల తరపు అడ్వకేట్స్
ఒంగోలు

సర్టిఫికెట్లు పోయినవి

మార్కాపురంమండలం, రాయవరం గ్రామానికి చెందిన దొంతా వెంకటబాలనాగయ్య, తండ్రి: చిన్న వెంకటేశ్వర్లు నకు చెందిన 10వ తరగతి సర్టిఫికెట్లు రాయవరం రైల్వే స్టేషన్ సమీపంలో గత నెల 25వ తేదీన పోయినవి. వెదికినా కనిపించలేదు. సర్టిఫికెట్ రోల్ నెంబరు: 2016143656. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరని మనవి.

ఇట్లు
దొంతా వెంకట బాలనాగయ్య
రాయవరం గ్రామం,
మార్కాపురం మండలం.
సెల్: 9951410424.

ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 223/2021

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, ఒంగోలు ...వాది

వర్సెస్

బొద్దు రామయ్య వగైరా ... ప్రతివాదులు

To

D1) బొద్దు రామయ్య S/o కాశయ్య, భావాపురం,గోపాలుని పల్లి, కొమరోలు మండలం,523373 అనువారికి

వాది దావా పరిహారములు రాబట్టుకును నిమిత్తం మీపై పై నెంబర్ న దావా చేయగా మీకు నోటిసు నిమిత్తం తేది:19-04-2024 దిఉదయం గం.10.30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 05-04-2024

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్లూరి వసుంధర
అడ్వకేట్స్
సీతారాంపురం,ఒంగోలు

శ్రీ దర్శి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No: 50/2022

అనుమల ప్రసాద్ ... వాది

V/s

పోకూరి రత్నమ్మ వగైరాలు ... ప్రతివాదులు

To

D2) పోకూరి సుబ్బారావు తండ్రి చిన్న వెంకటేశ్వర్లు R/o రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా

D3) పోకూరి రామలక్ష్మమ్మ భర్త గొర్ల వెంకట్రామయ్య R/o రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా

D4) పోకూరి సుశీల D/o పోకూరి చిన్న వెంకటేశ్వర్లు R/o రాజంపల్లి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో వాది దావా పరిహారం కోరి మీపై పై కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా తేదీ: 19-04-2024 ఉన్నది. మీరు తేదీ:19-04-2024 ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని లాయర్ ద్వారా గాని పై కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనిచో మీపరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడ మైనది.

వాయిదా తేదీ : 19.04.2024

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వేరేశ రమణారెడ్డి
వాది తరపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9441275441

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.ఎ.నెం:286/2022

ఇన్

ఇ.పి.నెం: 80/2019

ఇన్

ఓ.ఎస్.నెం:237/2017

కొనగొండ్ల సుబ్బరత్నం (చనిపోయినందున) ఇతరులు సుగ్రీవ ప్రసాదరావు ..... పిటీషనర్/ ప్రపోజ్డ్ పార్టీ

వర్సెస్

తిరువీధి చిన్న వెంకటేశ్వర్లు వగైరాలు .... రెస్పాండెంట్లు/జె.డి.ఆర్స్

టు,

1) తిరువీధి చిన్న వెంకటేశ్వర్లు, తండ్రి: సత్యనారాయణ

2) తిరువీధి వెంకటనారాయణ, తండ్రి: సత్యనారాయణ

అందరి నివాసం: డోర్ నెం: 10/46-బి, విజయటాకీస్ రోడ్డు, 10వ వార్డు, మార్కాపురం.

పై నెంబరు పిటీషన్‌లో డి.హెచ్.ఆర్-కొనగొండ్ల సుబ్బరత్నం చనిపోయి నందున ఆయన వారసునిగా కొనగొండ్ల సుగ్రీవ ప్రసాదరావును చేర్చమని కోరుచూ ఆర్డర్ సెక్షన్ 146 సి.పి.సి. ప్రకారం పిటీషను దాఖలు చేయుగా సదరు పిటీషన్ నోటీసు జారీ నిమిత్తం మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు వాయిదా 30-04-2024వ తేదీన ఉన్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఉంటే తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై పిటీషన్‌ను విమర్శచేసి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా : 30-04-2024
మార్కాపురం

ఇట్లు
షేక్ షహనాజ్‌బేగం
పిటీషనర్ తరపు న్యాయవాది
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.0348/2020

Between:

Sri.Shaik Ibrahim ...Plaintiff

Vs

Smt.Shaik Mohammad Ashrifun &12 others. ..Defendants

To,

11వ ప్రతివాది:
Sri Shaik Basheer Ahmmad, S/o Mohammad Gouse, Musilm, aged about 59 years, R/o Door No.12/150, Kothapet, Chirala Town&Mandal, Bapatla District(Old Prakasam District)

13వ ప్రతివాది:
Sri Shaik Ahmmad Sharif, S/o Mohammad Gouse, Musilm, aged about 48 years, R/o Door No.14-42, Namburu VIllage&post, Pedakakani Mandal, Guntur District

పై నెంబరు ఓ.యస్.నెం.348/2020 దావాలో 11వ మరియు 13వ ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపినను మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు/సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 03-05-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.03-05-2024న ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకొనగోరారు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది:03-05-2024

ఇట్లు
రావిపాటి వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.

SRI RAJARAJESHWARI COLLEGE of EDUCTION

(Recognised by N.C.T.E. Affiliated by A.K.U, ONGOLE GIDDALUR-523357,Prakasam(DT).

Admission Notification for B.Ed Categores- A & B Seats

Applications are invited from eligible Candidiates of with (or) with out EDCET-2023 or the Academic Year 2023- 2025. On (or) before 07-04-2024 Vacances Details are Categores-A & categores-B Sets.

Contact Numbers : 9494510038, 9391914989

PRINCIPAL

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి -చీమకుర్తి

భారత మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేరుగ నాగార్జున, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల నాయకులు తప్పెట బాబూరావు, కె.శేఖరరెడ్డి,చిన్నపురెడ్డి వెంకటరెడ్డి,పి.గంగయ్య, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు,వైస్. చైర్మన్లు బాపతు వెంకటరెడ్డి,మాణిక్యం పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో

టిడిపి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందిమళ్ళ గంగాధరరావు, నాయకులు శేషయ్య, ఉన్నం సుబ్బారావు, వీరయ్య, జక్రయ్య, వంశీ, కర్నాప్రసాదు, కిషోర్,బాలరాజు, రాజు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో..

ఎంఆర్‌పిఎస్,ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతా ఏసుదాసు, యాకోబు, జడ విజయకుమార్, బుట్టిసాల్మన్, వంశీ,ప్రసాదు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, ఎఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరాజు, వైసిపి క్రిస్టియన్ యూత్ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్నా, ఎంపిటిసి గురవయ్య, నాయకులు సింగా ప్రసాద్, ఎస్. సుందరరావు, చేదూరి సుబ్బయ్య, కొర్రపోలు గురవయ్య, విజయ్, జాను, సుభాకరరావు పాల్గొన్నారు.

హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో బాబు జగ్జీవన్ రామ్ అందించిన సహకారం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె కవీంద్ర, మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, సేవ్యా నాయక్, కిశోర్, ఒంగోలు ఆదిరెడ్డి, కె.భాస్కర్ పాల్గొన్నారు.

నివాళుర్పిస్తున్న మంత్రి నాగార్జున

మద్దిపాడు : మండల పరిధిలోని బసవన్నపాలెం గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, రైతు నాయకులు అబ్బూరి శేషగిరి, టిడిపి నాయకుడు మండవ గోవిందు, విశ్రాంత బ్యాంకు మేనేజరు ఆర్ల రామాంజనేయులు, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్, వార్డు మెంబర్లు సాయి తేజ, పొదిలి సుధాకర్, హరికష్ణ, నాగేశ్వరరావు, శివకష్ణ, ఏసు, అనీల్, వేణు, శ్రీకాంత్, నవీన్, కిరణ్, బాలచందు , జక్రయ్య, దేవ కుమార్, ఆదిశేషు, క్రాంతి, విజయకుమార్ పాల్గొన్నారు.

శింగరాయకొండ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ:గా ఆయన విగ్రహానికి కెవిపిఎస్ మండల కార్యదర్శి ప్రేమల బాబూరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రేమల కొండలరావు, మల్లికార్జున్, రావినూతల భాస్కర్, ఎండ్లూరి వెంకటేశ్వర్లు, ప్రేమల ఎనోష్, పొనుగోటి మనోహర్ పాల్గొన్నారు.

దర్శి : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ ఆదర్శణీయులని టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావు చిత్రపటానికి గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త లలిత సాగర్ పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల : స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికీ అందించిన సేవలు చిరస్మరణీయమని వైసిపి చీరాల నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్ వద్ద ఉన్న అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాడు. అనంతరం మరింపేటలోని ఐటిసి గెస్ట్ హౌస్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రెడ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. చీరాల బార్ అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,వైసిపి పట్టణ అధ్యక్షుడు కొండ్రు బాబ్జీ, సల్లూరి అనిల్, కోలా శివ,కంచర్ల చిట్టిబాబు,తలకాయల సుధీర్, వాసిమల్ల వాసు, చీరాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్,సెక్రటరీ ఉదయభాస్కర్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రాజు శ్రీనివాసరెడ్డి, రాజా సల్మాన్, మిక్కిలి పుల్లయ్య, చల్లా సురేష్, ఈశ్వరరెడ్డి, కొండయ్య, అనిల్, చైతన్య, మనినాగసైనా,కె. వాసు పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న కారు.. యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

మృతిచెందిన వేమలయ్య

బైకును కారు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటనలో మార్టూరులో శుక్రవారం చోటుచేసుకుంది. సిఐ రాజశేఖరరెడ్డి కథనం ప్రకారం.. చిలకలూరి పేట మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన నల్లజర్ల వేమలయ్య (32) చిలకలూరిపేట లోని భారత్ పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. భార్యా, పిల్లలను అత్తగారి ఊరైన అద్దంకిలో వదిలి పెట్టి తిరిగి విధులకు హాజరవడానికి అద్దంకి నుంచి చిలకలూరిపేటకు బైకు వస్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక విద్యానగర్ సమీపంలో జాతీయ రహదారిపై ఒంగోలు వైపు నుంచి గుంటూరు వెళుతున్న కారు బైకును వెనుక నుంచి కొట్టింది. దీంతో వేమలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వేమలయ్యను వైద్యులు పరిశీలించి మతి చెందినట్లుగా నిర్ధారించారు. నిర్లక్ష్యంగా కారు తోలి యువకుడి మతికి కారణమైన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మతుడి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ డీలర్ల పై కేసు నమోదు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

ఇద్దరు రేషన్ డీలర్లపై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. సిఎస్‌పురంలోని మూడో నంబరు రేషన్ దుకాణం నుంచి అక్రమంగా తరలిస్తున్న 77 బస్తాల బియ్యాన్ని గురువారం పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు సిఎస్‌పురంలోని రెండు, మూడో నంబర్ల రేషన్ దుకాణాల్లో శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో నంబరు రేషన్ దుకాణంలో రేషన్ సరుకుల నిల్వలు తక్కువగానూ, మూడో నంబరు దుకాణంలో రేషన్ సరుకుల నిల్వలు ఎక్కువగా ఉండడాన్ని గుర్తించారు. ఆయా దుకాణాల నిర్వాహకులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో పామూరు, ఒంగోలు, పొదిలి, దొనకొండ, టంగుటూరు మండలా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు బి. మధుసూదన్ రావు, ఆర్‌విఎస్.కష్ణమోహన్, కె. డేవిడ్‌రాజు, ఎం. రామనారాయణరెడ్డి, కష్ణమోహన్ పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని రంగాయపాలెం, కొత్త పట్నం గ్రామాల్లో ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, రైతు సాధికార సంస్థ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీనివాస్‌రావు శుక్రవారం పర్యటించారు. తొలుత రంగాయపాలెంలో ప్రకతి వ్యవసాయ పద్ధతిలో కుంచపు వెంకటేశ్వర రెడ్డి అనే రైతు సాగు చేసిన వంగ , గులాబీ తోటలను పరిశీలించారు. అదే విధంగా కాటా యుమున 9 రకాల విత్తనాలతో సాగు చేసిన నవధాన్యాల పంటను పరిశీలించారు. అనంతరం కొత్తపట్నం గ్రామంలో పురిణి ఆంజనేయులు సాగు చేసిన బీర, గోరుచిక్కుడు , బంతికట్ల భవాని సాగు చేసిన నవధాన్యాలు, మోపిదేవి వెంకటేశ్వర్లు సాగు చేసిన బీర , ఆకు కూరలు, పిట్టు చిన్న వెంకటేశ్వర రెడ్డి సాగు చేసిన వేరుశనగ, అంతర పంటల సాగును పరిశీలించారు. అదేవిధంగా కోమట్ల నాంచారెడ్డి , పావని సాగు చేసిన నిరంతర కూరగాయలు, ఆకుకూరల తోటలను పరిశీలించారు. ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు డిమాండ్ తో పాటు మార్కెటింగ్ సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి , నరసింహులు, కొట్టం హెల్త్ అండ్ న్యూట్రిషన్ యల్లమ్మ ,ఐసిఆర్‌పిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోతులతో దామచర్ల సత్య భేటీ

ప్రజావక్తి -శింగరాయకొండ

కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో ఆయన నివాసం గృహంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కందుకూరు, కొండపి నియోజకవర్గాలు, జిల్లాలోని రాజకీయ పరిస్థితుల గురించి వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగారయ్య, పోతుల నరసింహారావు, పోతుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి : చెవిరెడ్డి

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులతో ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం. ప్రసాద్ రెడ్డి, వైసిపి ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి, ఎంపిపి గాయం సావిత్రి, మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు యక్కంటి

మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపిలు కొదమల్ల బెంజిమెన్, రుద్రపాటి శోభ, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచులు భవనం కష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,కత్తి రాజారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కస్తాల బాలాజీ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి నారాయణస్వామి, వైసిపి మండల కోఆర్డినేటర్ రామకష్ణ, ఆదినారాయణ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

టిడిపిపై నెపం సరికాదు : గొట్టిపాటి

ప్రజాశక్తి - దర్శి

గ్రామ వాలంటీర్లకు టిడిపి కూటమి వ్యతిరేకం కాదని టిడిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. శుక్రవార ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. సచివాల ఉద్యోగుల ద్వారా 1,26,000 మంది లబ్ధిదారులకు రెండు రోజుల్లో పింఛన్లు పంపిణీ చేయవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేనందున పెన్షన్లు ఇవ్వలేక ఆ నెపాన్ని టిడిపిపై నెట్టాలని చూస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే ధ్యేయం : అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

బీసీల సంక్షేమమే టిడిపి ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు మండలం కొంగలవీడు పంచాయతీ పరిధిలోని చంద్రారెడ్డి పల్లె గ్రామానికి చెందిన 35 బీసీ కుటుంబాల వారు ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేశారు. అశోక్‌రెడ్డి, రాఘవ రెడ్డి వారికి

టిడిపిలో చేరిన వారితో మాగుంట, ముత్తుముల

టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో డాక్టర్ కృష్ణ చైతన్య

అందరికీ అండగా 'అన్నా' : కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - మార్కాపురం

అందరికీ అండగా నిలిచే అన్నా వెంకట రాంబాబును మార్కాపురం ఎంఎల్ఎగా, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఒంగోలు ఎంపీగా గెలిపించాలని అన్నా రాంబాబు తనయుడు డాక్టర్ అన్నా క్రిష్ణ చైతన్య కోరారు. పట్టణంలోని 5వ వార్డులో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లారు. అన్నా రాంబాబు మంచి తనం చూడాలని కోరారు. 2వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 5వ వార్డు కౌన్సిలర్ మంగమూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, పట్టణ కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కమలా విద్యా సంస్థల అధినేత పెనుగొండ పవన్‌కుమార్, వైసిపి నాయకులు గుంటక వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రచారానికి రావాలని మండలంలోని పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన అభిమాని నలతోటి సుధాకర్ వృద్ధులకు శుక్రవారం అన్నదానం చేశారు. స్థానిక నేతాజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు పంచి పెట్టారు. పిఠాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు.

ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ

'ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..'

ప్రజాశక్తి - బాపట్ల

రానున్న ఎన్నికల్లో తనను ఆదరిస్తే బాపట్లను అభివృద్ధి చేస్తానని టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తన ఎన్నికల ప్రచారాన్ని పట్టణంలోని 26, 30, 31వార్డుల్లో శుక్రవారం నిర్వహించారు. పోలేరమ్మ గుడి వద్ద నుండి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా బాపట్ల నియోజకవర్గం వెనుకబడి ఉందని అన్నారు. అభివృద్ధిలో బాపట్లను ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు. తాను కేవలం ప్రజాసేవకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అవినీతికి పాల్పడాల్సిన అవసరం తనకు లేదన్నారు. పట్టణంలో దోమల బెడద నివారణకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఒక్కసారి గెలిపిస్తే భిన్నమైన పాలన చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నామన శివన్నారాయణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం అక్రమ అమ్మకాలు అరికట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్ రాహుల్ మీనాకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సిపిఎం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ షాపుల నుండి ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై ఎంఆర్‌పి కంటే అదనంగా రూ.10 తీసుకొని పెద్ద సంఖ్యలో బెల్ట్ షాపుల నిర్వాహకులకు అక్రమంగా అమ్మకం చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా విచ్చలవిడిగా గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వివిధ గ్రామాల్లో అయితే పోటీపడి బెల్ట్ షాపులు వేలంపాట నిర్వహించుకుని అక్రమ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. వీటివల్ల మద్యం మత్తులో అసాంఘిక పనులకు పాల్పడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను నివారించవలసిన అధికారులు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి నెలవారి మామూళ్ళ మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఏ బెల్ట్

డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సోమయ్య

షాపుల నుండైతే నెలవారి మామూలు అందడం లేదో అలాంటి వారిని టార్గెట్ చేసుకొని అప్పుడప్పుడు దాడులు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్నారనే పేరుతో ఎస్ఇబి అధికారులు లోపాయికారి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే డిప్యూటీ కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ చేస్తే సెబ్ అధికారులకు, సివిల్ పోలీసులకు బెల్ట్ షాపు షాపు నిర్వాహకులకు మధ్యనున్న లోపాయికారి ఒప్పందం బయట పడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డికెఎం రఫీ, జవ్వాజి రాజు, గుంటూరు కొండయ్య, నారాయణ, విజయ్ కుమార్, జి నాగరాజు, ఏనుగుల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

ప్రజాశక్తి - సంతమాగులూరు

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని చవిటిపాలెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వైసీపీ కుట్రలను అడ్డుకోవలసిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార వైసిపి నేతలకు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తన తండ్రి గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధూపాటి ఏసోబు,

టిడిపి పథకాలు వివరిస్తున్న గొట్టిపాటి హర్షవర్ధన్

చేవూరి వాసురెడ్డి, తెల్లప్రోలు రమేష్, మల్లపాటి రాజశేఖర్, గంజి శ్రీను, కందిమల్ల శ్రీను, వల్లెపు నాగరాజు, కొనికి గోవిందమ్మ, మాదాల సుబ్బారావు, గుమ్మా జ్యోతి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళి

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - పొదిలి

సమాజంలో అణగారిన వర్గాల విద్య, హక్కుల కోసం అలుపెరుగని కృషి సలిపిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని యుటిఎఫ్ నాయకులు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి బాలవెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించిన సభలో జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్‌హై మాట్లాడుతూ గాంధీజీ, నెహ్రూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లతో కలిసి పోరాడిన పోరాట యోధుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. నేడు విద్యా వ్యవస్థలో ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ పెరిగిపోయి పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్య దక్కకుండా దూరమవుతుందని అన్నారు. ఉన్నత విద్యలో విదేశీ యూనివర్సిటీలు రావడం, అందులో రిజర్వేషన్ లేకుండా పోవడం వలన పేద విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతు న్నారని అన్నారు. కార్మిక మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగులకు బీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేసి కార్మికుల జీతాలకు భరోసా కల్పిస్తే నేటి పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారని ఆరోపించారు. నేడు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అంశాలను నేటి పాలకులు ఒక్కొక్కటి కాలరాస్తున్నారని అన్నారు. వాటిరక్షణ కోసం ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ఆయన స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలని అన్నారు. ఆయన స్ఫూర్తితో పాత పెన్షన్ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం మన అందరి మీద బాధ్యత ఉన్నదని గుర్తు చేసినారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ సత్య నారాయణ రెడ్డి, తోట శ్రీనివాసులు, రెబ్బవరపు చంద్ర మౌళి, మాగతోటి నారాయణ, భూదాల దేవప్రసాద్, వేల్పు ఏడుకొండలు, ఎం నాగార్జునరావు, మోటా నాగేశ్వ రరావు, బాలకొండారెడ్డి, గంట ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

కురిచేడు : జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిం చాలని దర్శి వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసా దరెడ్డి అన్నారు. కురిచేడులోని వైసిపి కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడారన్నారు. ఆయన పోరాట పటిమను తమ పార్టీ ఆదర్శంగా తీసుకుని ఆర్థింగా ఎదుగుదలకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ పి సంతోష్ కుమార్, డి దేవప్రసాద్, కె కృష్ణయ్య, షేక్ సైదా, మాజీ ఎంపిపి మేరువ సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య, కాసు భాస్కరరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు నివాళి అర్పిస్తున్న బూచేపల్లి

వైసిపిలో చేరిన కుటుంబాలతో అన్నా రాంబాబు

తుమ్మగుంటలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - పొదిలి

మండలంలోని తుమ్మగుంట గ్రామంలోని ఎస్‌సి కాలనీలో నివాసం ఉంటున్న 15కుటుంబాలు మార్కా పురం నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో వైసిపిలో శుక్రవారం చేరారు. అన్నా రాంబాబు వారికి వైసిపి కండువాలు మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి రాంబాబు విజయానికి కృషి చేస్తామన్నారు. ఏండ్లూరి యోను, ఎండూరి సారయ్య, ఏండ్లూరి శాంసన్, ఎండ్లూరి మత్తయ్య, కుంచం రోశయ్య, కుంచం రమేష్, కుంచం నగేష్, జి రూపేష్, ఎర్రగుంట్ల మరియమ్మ, ఎండ్లూరి పోలయ్య, కుంచెం బాలమ్మ, ఎండూరి అమత్, ఎండ్లూరి ఇశ్రాయేలు ఉన్నారు.

ఉన్నతాధికారుల హామీతో కార్మికుల విజయోత్సవం

ఆర్టీసీ కార్మికుల చర్చలు సఫలం

ప్రజాశక్తి - పొదిలి

స్థానిక ఆర్టీసీ డిపోలో సమస్యలపై గత నాలుగు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు సమస్యలు పరిష్క రించేందుకు డిపిటిఓ (రీజనల్ మేనజర్) బి సుధాకర బాబుతో జరిగిన చర్చలు ఫలించడంతో ఉద్యోగులు శు క్రవారం దీక్షలు విరమించారు. డిపో సమస్యలు, ఇక్కడి అధికారుల తీరుపై గత నెల 28, 29తేదీల్లో ఎర్రబ్యాడ్జీ లు ధరించి గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏప్రిల్ 1నుండి 5వరకు నిరాహార దీక్షలు చేపట్టినారు. గురు వారం సాయంత్రం డిపిటిఓ (ప్రకాశం రీజనల్ మేనేజర్) తో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి అంగీకారం కుదిరినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం నిరాహార దీక్షను విరమించి శిబిరాన్ని తొలగించినారు. కార్యక్రమంలో ఇయు రాష్ట్ర నాయకులు పి కొండలరావు, జోనల్ ప్రెసిడెంట్ వాకా రమేష్, రీజినల్ సెక్రెటరీ పిడుగు వెంకటేశ్వర్‌రెడ్డి, డిపో కార్యదర్శి పి ఓబులేషు, ప్రెసిడెంట్ ఎండిఎ బాజీ, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్‌కె భాష, ట్రెజరర్ జిలాని షరీఫ్, కెవి రావు, ఎస్ వెంకటేశ్వర్లు, టీఎస్ పార్వతి, వి లక్ష్మమ్మ, ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో నక్క ఆనందబాబు

సూపర్‌సిక్స్ పథకాలు పేదలకు వరం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరమని మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి నక్క ఆనందబాబు అన్నారు. మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి లేక నిరుద్యో గత పెరిగిందని అన్నారు. రాజధాని లేకుండా ఐదేళ్ల గడిపిన వైసిపికి ఓటేస్తే మరో ఐదు ఏళ్ళు రాష్ట్రం పూర్తిగా అభివృద్ధిని కోల్పోతుందని అన్నారు. చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేములపల్లి జగన్నాధరావు, నూతక్కి దినకరబాబు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - చీరాల

మాట్లాడుతున్న ఎంఎం. కొండయ్య

స్థానిక టిడిపి కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూతు కన్వీనర్ల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి చీరాల నియోజక వర్గ అభ్యర్ధి ఎంఎం .కొండయ్య మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూతు కన్వీనర్లు, సమిష్టిగా సైనికులుగా పనిచేసి టిడిపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిడిపి కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు అప్రమత్తంగా ఉండాలన్నారు. టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వాడరేవు గ్రామ టిడిపి అధ్యక్షుడు బందు గురవయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, కీర్తివారిపాలెంలోనర్రా తిరుపతంకయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలవారు ఎంఎం.కొండయ్యను కలసి తమ మద్దుతు తెలిపారు. మాజీ మంత్రి జాగర్లముడి లక్ష్మీ పద్మావతిని మహిళా మండలి కార్యాలయంలో ఎంఎం. కొండయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. తొలుత బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కొండయ్య, తన అనుచరులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలి

వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

మాట్లాడుతున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ఈనెల 7న నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక కార్యాలయంలో వైసిపి నాయకులు, కార్య కర్తలతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 7న కొనకనమిట్ల మండలం మార్కాపురం అడ్డరోడ్డు వద్ద సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేమంతా సిద్ధం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ సభకు దర్శి నియోజకవర్గంలో నుంచి భారీగా తరలి రావాలన్నారు. అదేవిధంగా కురిచేడులోని వైసిపి కార్యాలయంలోనూ వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సిద్ధం సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత నాగిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, దేవర ప్రసాదు, చింతలపూడి శ్రీనివాస్ రెడ్డి, కురిచేడు జడ్‌పిటిసి నాగిరెడ్డి, మాజీ ఎంపిపి సుబ్బారెడ్డి, పిచ్చి రెడ్డి, వీరగంధం కోటయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగా డైరెక్టర్ షేక్ సైదా సర్పంచి కాసు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని దిగువ మెట్ట తండాకు చెందిన 40 కుటుంబాల వారు శుక్రవారం వైసిపిలో చేరారు. సర్పంచి అంజి నాయక్ ఆధ్వర్యంలో వైసిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేశారు. నాగార్జున రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో గొట్టిపాటి లక్ష్మి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని పెదరావిపాడు ఎస్‌సి కాలనీకి చెందిన 15 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. నాయుడుపాలెం గ్రామ టిడిపి నాయకుడు బద్రి గోపాల్ ఆధ్వర్యంలో టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో వారు పార్టీలో చేశారు. గొట్టిపాటి లక్ష్మి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కడియాల లలిత్ సాగర్, టిడిపి నాయకుడు వీరపనేని రంగా తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

మంత్రి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని డ్రైవర్ పేటకు చెందిన జనసేన, టిడిపికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఎస్‌కె. ముజిబ్, ఎస్‌కె. షకీలా ఆధ్వర్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో 40 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. మంత్రి ఆది మూలపు సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి, నాయకులు మసనం వెంకట్రావు, పటాన్ రియాజ్, నియోజకవర్గ పరిశీలకులు రాచగండ్ల పిచ్చయ్య యాదవ్, కుంచాల సాయి వేణు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంభం రూరల్

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వైసిపి గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నర్సిరెడ్డి పల్లె ,తురిమెళ్ల,ఎర్రబాలెం గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికే పథకాలు అందిస్తున్న తెలతిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో కరణం వెంకటేష్

120 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజావక్తి - చీరాల

చీరాల మండలం ఓడరేవు పంచాయతీ పరిధిలోని పాకల గ్రామానికి 120 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. వైసిపి చీరాల నియోజక అభ్యర్థి కరణం వెంకటేష్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. కరణం వెంకటేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఎరిసిపిల్లి రమణ, మచ్చా సువార్త, ధోని కనకరాజు, ధోని మునియ్య, గౌరి పెంటయ్య, ధోని రాజు, సిరిపిల్లి తాతారావు, కనగళ్ల వెంకన్న, చాపల అప్పలరాజు, కౌవిరి శ్రీను, ఓసిపిల్లి నూకరాజు,గప్పల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

డాక్టర్ ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - హనుమంతునిపాడు

హనుమంతుని పాడు మండలం నందనవనం గ్రామ సర్పంచి పరిసపోగు కృపారావు, ఆరుగురు వార్డు సభ్యులు, వాలంటీరు, మరో 42 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. సానికొమ్మ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వైసిపి పాలనలో పంచాయతీల్లో అభివృద్ధి నిలిచిపోయినట్లు తెలిపారు. టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, దొడ్డి చింతల సర్పంచి బ్రహ్మారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, మువ్వా రంగసాయి యాదవ్, బ్రహ్మంగౌడ్, పరిచిపోగు యేసు, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, కుందురు నారాయణరెడ్డి, పెంచికల రామకష్ణ, తిరుపతయ్య, రాజారామిరెడ్డి, కూరాకు బాల నారాయణ పాల్గొన్నారు.

వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రచారం నిర్వహిస్తున్న రవీంద్ర, ఎరిక్షన్‌బాబు

నిన్నటి వరకూ అంటి అంటనట్టుగా ఉన్న టిడిపి యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర ఎట్టకేలకు ఒక్కటయ్యారు. ఇద్దరూ కలిసి యర్రగొండ పాలెంలో టిడిపి జెండా ఎగుర వేసేందుకు సమాయత్తమయ్యారు. కలిసి వచ్చే వారిని అక్కున చేర్చుకుంటున్నారు. యర్రగొండ పాలెం నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నాయకులు టిడిపిలో చేరుతున్నారు. రాజకీయాల్లో చేరినప్పటి నుండి వైసీపీలోనే కొనసాగుతున్న పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు వైసిపి వీడి టిడిపిలో చేరుతున్నారంటే యర్రగొండపాలెంలో టిడిపి పరిస్థితి గతం కంటే మెరుగు పడింది. యర్రగొండపాలెం నియోజకవర్గం లోని సామాజిక స్థితిగతులు అర్థం చేసుకుని అభివద్ధి గురించి మాట్లాడటం ఎరిక్షన్ బాబుకు కలిసి వచ్చే అంశంగా మారింది.

చైతన్య రథంపై ప్రచారం

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ యర్రగొండపాలెం నియోజక అభ్యర్థి గూడూరి ఎనిక్షన్‌బాబు, టిడిపి సీనియర్ నాయకులు మన్నె రవీంద్ర తెలిపారు. టిడిపి చైతన్య రథాన్ని శుక్రవారం ప్రారంభించారు, అనంతరం చైతన్య రథంపై ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మన్నె రవీంద్ర, ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షనబాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా, కుమారుడు గూడూరి అజిత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, వలరాజ, శ్రీనివాసరెడ్డి, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, వేగినాటి శ్రీనివాస్, కామేపల్లి వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకట కోటయ్య, బివి. సుబ్బరెడ్డి, షేక్ మాబు, సుబ్బరత్నం, కె.భాస్కర్, బోడా చెనవయ్య, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, వెంకట్రావు గూడ్, కిశోర్, రమణమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-చీమకుర్తి

సార్వత్రిక ఎన్నికల విధుల నిర్వహణలో అలసత్వంగా వ్యవహరించరాదని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఒలు, ఎపిఒలు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్,పోలింగ్ నిర్వహణ,టెండర్ ఓటు,ఛాలెంజ్ ఓట్ ,ఓటరుతో ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు,సెక్టారు ఆఫీసర్లు,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఎన్నికల విధుల నిర్వహణలో అవలంభించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీలేఖ , నోట్ అనోడల్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రదీప్, సెక్టార్ ఆఫీసర్ జి నీలిమ, ట్రైనర్లు కె. సత్యనారాయణ, చిట్టి నాయక్, రవి కుమార్ పాల్గొన్నారు.

గిద్దలూరు : సార్వత్రిక ఎన్నికల్లో పిఒలు, ఎపిఒలు తమ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రిట్నరింగ్ అధికారి నాగజ్యోతి తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పిఒలు, ఎపిఒలకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.సిద్దార్థ, మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

ప్రత్యేక బలగాల కవాతు

ప్రజాశక్తి - కారంచేడు

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచినట్లు సిఐ బత్తుల శ్రీనివాసరావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని కారంచేడు మండలంలోని స్వర్ణ, కేసవరపాడు, స్వర్ణపాలెం, కొడవలివారిపాలెం, దగ్గుబాడు, తిమిడిదపాడు గ్రామాల్లో ప్రత్యేక పోలీసు బృందాలతో శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేశారు. చట్ట వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కారంచేడు పోలీసు సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, ఎస్ఐ తిరుమలరావు

పంగులూరు : ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ధైర్యం కల్పించేందుకు గ్రామాల్లో పోలీసు కవాతు శుక్రవారం నిర్వహించారు. శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కెకె తిరుమలరావు హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మండలంలోని కోటపాడు, ముప్పవరం, కొండ మంజులూరు గ్రామాల్లో కవాతు, వాహనాల తనిఖీ, పెట్రోలింగ్ నిర్వహించారు.

మాట్లాడుతున్న కందుల నారాయణరెడ్డి

వైసిపిని మట్టి కరిపిస్తాం : కందుల

ప్రజాశక్తి - మార్కాపురం

వచ్చే ఎన్నికల్లో వైసిపిని మట్టి కరిపిస్తామని టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు జనసేన ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్‌చార్జి పివి క్రిష్ణారావులు మాట్లాడారు. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపిస్తామని చెప్పారు. వైసిపి పాలనలో అరాచక రాజ్యం ఏలిందన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా విషయంలో వైసిపి నాయకులు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రత్యేక జిల్లా ప్రకటిస్తామని, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. తాగు, సాగు నీటిని ప్రజలకు అందిస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కార్యాచరణతో మూడు పార్టీలు కలిసి కందుల నారాయణరెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలిపిస్తామని చెప్పారు. ఎన్డీఏ కూటమి వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదని, పైగా వచ్చే ఎన్నికల అనంతరం వాలంటీర్ల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని అన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్లను సత్కరించారు.

బాపట్లలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళి

రేపల్లెలో జగ్జీవన్‌రామ్ కి నివాళి అర్పిస్తున్న సిపిఎం నేతలు

జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ గొట్టిపాటి

ప్రజాశక్తి - బాపట్ల

భారత తొలి ఉప ప్రధాని, భారతరత్న, స్వతంత్ర సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతిని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులు చౌక ధరలకు అందేలా పౌరసరఫరాల పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. 1974లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా కరువు క్షామంతో ఉన్న దేశాన్ని హరిత విప్లవం దశగా నడిపించారని అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర ప్రభుత్వంలో పౌరసరఫరాలు, రక్షణ, వ్యవసాయ, కార్మిక, తంతి తపాలా వంటి అనేక శాఖలో దేశానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. కార్యక్రమంలో తాజుద్దీన్, శీలం సాగర్, బక్కా రోశయ్య, ప్రభుదాస్, జోగి సురేష్, ఆదాం పాల్గొన్నారు.

రేపల్లె : భారత మాజీ ఉపప్రధాని జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం కార్యాలయంలో ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు కె ఆశ్వీరాధం పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. భారత ఉపప్రధానిగా, కార్మికశాఖ మంత్రిగా తన సేవలను దేశ ప్రజలుకోసం, వెనకబడిన దళితులు కోసం ఉపయోగించిన వ్యక్తి అని అన్నారు. 33ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యునిగా ప్రజా సమస్యలపై పూర్తి అవగాహనతో ముందుకు నడిచిన నేతని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో జాతీయ నేతగా గుర్తింపు పొందారని అన్నారు. బాబు జగజీవన్ రామ్ స్ఫూర్తితో సామాజిక సమస్యలపై, సామాజిక, అభ్యుదయ ఉద్యమకారులు ఐక్యం కావాలని అన్నారు. రాజ్యాంగ హక్కులపై జరిగే దాడి, విద్వేషాలకు ఇబ్బంది కలిగిస్తూ ప్రవేటీకరణ విధానాలపై జరిగే పోరాటాల్లో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం, కెవిపిఎస్, సిపిఎం నాయకులు ఎంఎల్‌వి ప్రసాదరావు, డి రమేష్, కెవి లక్ష్మణరావు, కె చిట్టిబాబు, వెంకట్రావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైసీపీ అభ్యర్థి వరికుటి అశోక్ బాబు అన్నారు. స్థానిక ఇందిరా కాలనీలో జగ్జీవన్ రామ్ జయంతి సభ ఏర్పాటు చేశారు. సభలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జగజ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలను వేసి నివాళి అర్పించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తోనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కర్లపాలెం : జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షులు పరమానందకుమార్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగేళ్లు జైలు శిక్ష అనుభవించాడని గుర్తు చేశారు. నెహ్రూ క్యాబినెట్లో మొదటి కార్మిక శాఖ మంత్రిగా, కమ్యూనికేషన్, రవాణ, రైల్వే తదితర శాఖలకు మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని అన్నారు. భారత ఉప ప్రధానిగా దేశానికి తను చేసిన సేవలు మరవలేనివని అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు కాగిత సుభాచంద్ర బోస్, పేర్లి రాజేష్, కూచిపూడి శామ్యూల్ జాన్ (ఆమోస్), యిర్మీయా, సాంబయ్య, కాగిత దానియేలు పాల్గొనినారు.

పంగులూరు : దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం, అలుపెరగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగజ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తూనే సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. దళితుల హక్కుల అమల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, మందా నాగేశ్వరరావు, మందా ఆమోస్, పునూరి నరేంద్ర, కుక్కపల్లి ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సినిమాహాలు సెంటర్‌లోని జగ్‌జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాలేరు రామకృష్ణ, కరి శ్రీనివాసరావు, షేక్ మాబాషా, బి రాజేష్, వి మార్కు, పంగులూరి హనుమయ్యచౌదరి పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ పల్లెపోగు నాని, పల్లపాటి బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వలేరు క్రాంతి కుమార్, కెరాజేష్, కెహరీష్, నాగరాజు పాల్గొన్నారు.

అద్దంకి : పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి బాబూ జగజీవన్ రాం అని వైసీపీ అభ్యర్థి హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఉప ప్రధానిగా దేశానికి అందించిన సేవలను, దళిత జాతి అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బండెలా కిరణ్ రాజ్, జ్యోతి హనుమంతరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక శాఖ గ్రంథాలయ గ్రంథ పాలకులు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత తొలి ఉప ప్రధాని బాబూ జగజీవన్ రామ్ జయంతి శుక్రవారం నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కాపురం : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపాలని అలుపెరగని పోరాటం నిర్వహిస్తూ, అంచెలంచెలుగా ఎదిగి దేశ ఉప ప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా ఓటమి ఎరుగని నాయకుడిగా బాబు జగజీవన్‌రావ్ ఎదిగారని అన్నారు. దేశ రాజకీయాలు కులాలు, మతాలు, ప్రాంతాల ఆధారంగా బిజెపి విడదీసి పాలిస్తున్నదని ఆరోపించారు. దళితుల సంక్షేమ పథకాలను పక్కనపెట్టి దళితులను ఓట్ బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు. ఈ దేశానికి మను ధర్మ సిద్ధాంతాన్ని అమలు చేయడానికి పూనుకుంటున్నాయని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశాన్ని రక్షించబడుతుందని అన్నారు. కాబట్టి రాజ్యాంగాన్ని మార్చు చేయాలని చెప్పుతున్న బిజెపిని, దానితో జతకట్టిన పార్టీలను ఓడించాలని కోరారు. దేశంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ప్రజలందరూ కలిసి దేశాన్ని రక్షించే విధంగా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, కాశయ్య, జి విక్టర్, జె నాగరాజు, జోనా, నారాయణ పాల్గొన్నారు.

స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తమ సందేశంలో అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి సల్పిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు.

కర్లపాలెంలో జగజీవన్ రాం నివాళులర్పిస్తున్న నాయకులు

సంతమాగులూరు గ్రంథాలయంలో జగజీవన్‌రామ్ జయంతి

మార్కాపురం జార్జి కళాశాలలో జగజీవన్‌రామ్ జయంతి

నేడు కొల్లూరు పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో నేటి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. విద్యుత్తు సబ్ స్టేషన్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా సబ్ స్టే షన్ పరిధిలోని కొల్లూరు, బొదులూరుపాడు, క్రాప, దోనేపూడి, కోటిపల్లి, చిన్న పులివర్రు, గాజులంక, పెసర్లంక, ఆవులవారిపాలెం గ్రామాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

మాజీ కౌన్సిలర్ వైసీపీలో చేరిక

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ వల్లెం నాగేశ్వరావు, ప్రస్తుత కౌన్సిలర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీలో చేరి సంఘీభావం ప్రకటించారు. ఆయనకు నరసింహారెడ్డి పార్టీ కండువ మెడలో వేసి ఆహ్వానించారు. నరసింహారెడ్డిని ఆయన శాలువాతో సత్కరించారు.

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ కోన రఘుపతి

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రతి ఇంటికి పథకాలు అందాలంటే వైసిపిని మరోసారి గెలిపించుకోవాలని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. మండలంలోని పెద్ద గొల్లపాలెం, గణపవరం, పెద్ద పులుగు వారిపాలెం, నర్రావారిపాలెం గ్రామాల్లో ఆయన శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం, పెదపులుగు వారిపాలెం రహదారికి ఇప్పటికే నిధులు మంజూరు య్యాయని, దానిని డబల్ రోడ్డుగా విస్తరణ చేస్తున్నామని అన్నారు. పెదపులుగువారిపాలెం, తుమ్మలపల్లి, నర్రావారిపాలెం పంచాయతీలకు కలిపి కట్టవాద వద్ద తాగునీటి చెరువును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లలో తీర గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా నందిగాం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఇవే సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు, ఎఎంసీ చైర్మన్ సీతారామిరెడ్డి, ఎంపీపీ యారం వనజ, ఉపాధ్యక్షుడు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, సర్పంచులు నాని, శ్రీనివాసరెడ్డి, అంకమ్మ, ఏడుకొండలు, ఎంపీటీసీలు లక్ష్మణ్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి గెలుపుకు ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

ఆనంద్ బాబుకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు మద్దతుగా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో టిడిపి నాయకులు ప్రచారం చేశారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో అభివృద్ధి లేదని అన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ, కనకాల మధుసూధన ప్రసాద్, ఏబేలు పాల్గొన్నారు.

అత్యాచార యత్నంపై కేసు నమోదు

ప్రజాశక్తి - పర్చూరు

తమపై కొందరు వ్యక్తులు అత్యాచారానికి యత్నించినట్లు ఇద్దరు మహిళలు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పోతుకట్లలో నివాసం ఉంటున్న ఒక మహిళ రెండు రోజుల క్రితం తాను తన స్నేహితురాలితో కలిసి బయటికి వెళ్ళినప్పుడు నలుగురు వ్యక్తులు వచ్చి తమపై అత్యాచారానికి యత్నించారని, తాము బలవంతంగా విడిపించుకొని వచ్చామని సదరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరారు. అత్యాచారానికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం పోలీసులకు చెప్పాలని కోరారు.

ఎంఎల్ఎ అనగాని ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థి, ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ తన ఎన్నికల ప్రచారాన్ని మండలంలోని పేటేరులో శుక్రవారం ప్రారంభించారు. తొలుత బుర్గలమ్మ అమ్మవారి ఆలయం, బావాజీ తోట వద్ద గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేశారు. డప్పు వాయిద్యాలు, కళాకారుల ప్రదర్శనలతో పెట్టేరు ప్రధాన రహదారి నుండి ప్రచారం సాగించారు. చేనేత బజారు నుండి ఇందిరా కాలనీ, ఆంజనేయ స్వామి కాలనీ, శ్రామిక నగర్, గౌడ పాలెం, ఆరేపల్లి బజార్, గుంటూరు వారిపాలెం, యాదవపాలెం, వాకావారిబజారు, తూర్పు మాలపల్లి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ టిడిపి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలిపించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించడమే టిడిపి లక్ష్యమని అన్నారు. మహిళల అభివృద్ధి జరగాలంటే టిడిపితోనే సాధ్యమని అన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్

సమానత్వమే భారతీయ తత్వం

ప్రజాశక్తి - బాపట్ల

సమానత్వమే భారతీయ తత్వమని నమ్మి వెనుకబడిన వర్గాల నుంచి వచ్చినప్పటికీ విద్య, ఉన్నత విలువల సాధనలో పోరాడి విశేషంగా కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు అన్నారు. కళాశాల్లో శుక్రవారం జరిగిన జగ్జీవన్ రామ్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ మంత్రిగా వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన నిర్వహించిన పాత్ర గణనీయమైనదని అన్నారు. హరిత విప్లవం తేవడంలో విశేష కృషి చేశారని అన్నారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సి సంధ్యారాణి, డాక్టర్ ఎం లత, డాక్టర్ బి అపర్ణ, డాక్టర్ డివి సాయిరాం కుమార్, డాక్టర్ ఎ గోపాల్, డాక్టర్ టి మధుమతి, డాక్టర్ కె సుశీల, డాక్టర్ ఎస్ ప్రతిభశ్రీ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు

యాప్‌లతో ఎన్నికల అక్రమాలకు చెక్

- ఎన్నికల్లో అక్రమాలపై ఫిర్యాదులకు ప్రత్యేక యాప్
- పరిష్కారానికి వేగవంతమైన చర్యలు
- దివ్యాంగులకు వరం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతుంటారు. ఈ సారి ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేసేందుకు ప్రజలను భాగస్వామ్యం చేసేవిధంగా సీ విజిల్, సువిధ, కేవైసీ, సాక్ష్యం, ఓటర్ హెల్ప్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం, కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులు, ఎన్నికల నియామావళి, ఓటర్లకు అవసరమైన సాయం, ఎన్నికల ఖర్చు, పోలింగ్ బూత్ వివరాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల సమాచారం తెలుసుకోవడానికి, ఎన్నికల్లో అక్రమాలను అరికట్టడానికి ఈ యాప్‌లు ఎంతగానో ఉపయోగపడతాయి.

సువిధ యాప్ : ఎన్నికల సమయంలో అభ్యర్థులకు నామినేషన్ అనుమతి ప్రక్రియలో సహాయపడేందుకు ఈసీ అభివృద్ధి చేసిన అప్లికేషన్ సువిధ యాప్. డౌన్ లోడ్ చేసిన ఈ యాప్‌ను ఉపయోగించేందుకు అభ్యర్థులు తమ ఖాతాను రిజిస్టర్ చేసుకుని వారి ఆధారాలతో లాగిన్ కావాలి. తర్వాత అభ్యర్థులు తమ నామినేషన్ల అనుమతిని యాప్‌లో చూడవచ్చు. ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థులకు సువిధ క్యాండిడేట్ యాప్ ద్వారా ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతుల గురించి తెలుసుకోవచ్చు.

సీ విజిల్ యాప్ : సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహ ఫిర్యాదు చేయవచ్చు. ఫోటో లేదా వీడియో ఆడియో రూపంలో సమస్యను రికార్డ్ చేసి యాప్‌లో అప్ లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణ చేపట్టి 100నిమిషాల్లో ఆ ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు. పార్టీలకు అతీతంగా ఎవరు ఉల్లంఘనకు పాల్పడినా ఫిర్యాదు చేయవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. మీ ఫోన్ నంబర్ ఎంటర్ చేసి రిజిస్టర్ చేసుకోవాలి. నగదు పంపకాలు, ఉచిత బహుమతుల పంపిణీ, రెచ్చగొట్టే ప్రకటనలు, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం వంటి ఉల్లంఘనలను ఫోటో, వీడియో, ఆడియో క్లిప్‌లను యాప్‌లో అప్ లోడ్ చేయాలి. సీవిజిల్ యాప్ ఓపెన్ చేయగానే ఫోటో, వీడియో, ఆడియో అనే మూడు అప్షన్లు ఉంటాయి. ఫిర్యాదు చేసేవారు సదరు ఉల్లంఘనలను క్లుప్తంగా వివరించాలి. యాప్‌లో వివరాలు పొందుపర్చగానే జిల్లా ఎన్నికల అధికారి ఐదు నిమిషాల్లో దాన్ని ఫీల్డ్ సిబ్బందికి పంపిస్తారు. వారు 15నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. విచారణ జరిపి 30నిమిషాల్లో వివరాలు సేకరించి ఎన్నికల అధికారికి నివేదిక అందిస్తారు. ఈ యాప్‌లో మీరు చేసిన ఫిర్యాదుపై స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది.

దివ్యాంగుల కోసం సాక్ష్యం యాప్ : దివ్యాంగులకు సేవలు అందించడం కోసం సాక్ష్యం యాప్ ఈసీ తీసుకొచ్చింది. ఈయాప్ ద్వారా పోలింగ్ రోజున వీల్ చైర్ కోసం రిక్వెస్ట్ చేయొచ్చు. సమీపంలోని పోలింగ్ స్టేషన్ వివరాలతో సహా ఇతర అనేక ఫీచర్లను అందిస్తుంది. దృష్టి లోపం ఉన్న దివ్యాంగుల కోసం వాయిస్ సహాయాన్ని అందిస్తుంది. టెక్స్ టూ స్పీచ్ వంటి వివరాలు అందిస్తుంది. ఈ యాప్‌లో దివ్యాంగులకు ఉపయోగపడే ఫీచర్లు ఉన్నాయి.

కేవైసీ యాప్ : మీ అభ్యర్థిని తెలుసుకునేందుకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నేర చరిత్ర వివరాలు తెలుసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. అభ్యర్థిపై క్రిమినల్ కేసుల వివరాలు, ఆ కేసుల పరిస్థితి, నేరాల స్వభావం ఉంటాయి. నేర చరిత్ర ఉన్న అభ్యర్థులను గుర్తించేందుకు వారికి ఓట్లు వేయకుండా ఉండేందుకు ఈ యాప్ ఓటర్లకు సహాయపడుతుంది.

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ : నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ యాప్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కరించేందుకు ఈసీకి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఓటరు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి పోర్టల్‌లో ప్రొఫైల్‌ను నమోదు చేసుకోవాలి. అనంతరం తమ ఫిర్యాదును నమోదు చేయాలి. ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ కోసం ఎన్నికల అధికారికి వెళ్తుంది. నిర్ణీత వ్యవధిలో ఎన్నికల అధికారి స్పందించాల్సి ఉంటుంది. పోలింగ్ బూత్ స్థానాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల ఖర్చు, ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులను సకాలంలో ఈ యాప్ పరిష్కరిస్తుంది. తమ ఫిర్యాదులు ఏ స్థాయిలో ఉన్నాయో ట్రాక్ చేయవచ్చు

ఓటర్ హెల్ప్ లైన్ యాప్ : ఈ యాప్‌లో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా వివరాలు, ఎలక్టోరల్ రోల్‌లో మీ పేరును సెర్చ్ చేయడం, ఓటు వేసేందుకు అర్హత ఉందో లేదో తనిఖీ చేసేందుకు ఉపయోగించవచ్చు. డిజిటల్ ఫోటో ఉన్న ఓటర్ స్లిప్‌ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఎన్నికలకు సంబంధించిన వార్తలు, అప్ డేట్‌లను పొందవచ్చు.

రాజీనామాలేఖలు కార్యదర్శికి అందజేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని రాంబొట్లపాలెం గ్రామంలో 15మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను పంచాయతీ కార్యదర్శి మురళీ కృష్ణకు అందజేశారు. వీరి రాజీనామాను ఆమోదించినట్లు ఎంపీడీఒ శ్రీనివాసమూర్తి తెలిపారు. మండలంలో మొట్ట మొదటిగా రాంబట్లపాలెం సచివాలయ వాలంటీర్లు రాజీనామా చేశారు.

భట్టిప్రోలులో అశోక్ బాబు ప్రచారంలో ప్రజాప్రతినిధులు

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగడానికి మరో సారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగామ సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు భట్టిప్రోలు సర్పంచ్ దార రవి కిరణ్మయి, ఎంపీపీ దీవి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయ భాస్కరి, ఎంపిటిసిలు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, రెహ్మాన్, సిరాజుద్దీన్, కర్రంశెట్టి బాలు, సలీం, చెన్నయ్య పాల్గొన్నారు.

పార్శిల్ కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

పార్శిల్ కార్యాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక పార్శిల్ కార్యాలయాల్లో పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సోదాలను ముమ్మరం చేశారు. స్థానిక రవి పార్శిల్, నవత పార్శిల్, క్రాంతి పార్శిల్ కార్యాలయాల్లో ఉన్న సీలు పెట్టెలను తెరచి పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. పార్శిల్ వాహనాల్లో నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువులు తరలించకుండ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. సరియైన పత్రాలు లేకుండ రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకొని వెళ్లరాదని తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం నిల్వలు కానీ, ఇతర ఏవైన అక్రమంగా నిల్వ ఉంచినట్లు గమనిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని అన్నారు. గ్రామాల్లో వివాదాలకు పాల్పడే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు చెప్పాలని కోరారు.

అత్యధిక మెజారిటీ కోసం కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు అత్యవసరమని, అత్యధిక మెజార్టీ సాధించేందుకు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు కృషి చేయాలని ఒంగోలు ఎంపి, టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. స్థానిక ఆస్టానా ఫంక్షన్ హాలులో బిజెపి-టిడిపి-జనసేన కూటమి ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, నాయకులు యానం చిన్నయోగయ్య యాదవ్ ప్రసంగించారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావును కూటమినేతలు ఘనంగా సత్కరించారు.

శ్రీగిరి కొండపై ప్రచారంలో జనార్ధన్, రియాజ్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న దామచర్ల

ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ ప్రకాశం కాలనీలో టిడిపి నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో దామచర్ల జనార్ధనరావు పాల్గొన్నారు. - అనంతరం శ్రీగిరి కొండపై యానాదులతో దామచర్ల జనార్ధన్, రియాజ్ సమావేశం నిర్వహించారు.

జీవితాంతం సమాజసేవలోనే జగ్జీవన్‌రామ్

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్సీల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్‌రామ్ అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. తన జీవితకాలం సమాజ సేవలోనే నిలిచారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమం ఎస్సీ సంక్షేమ సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి వెలిగించి వేడుకలను ఆయన ప్రారంభించారు. సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులుగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1908లో జన్మించిన ఆయన మహాత్మా గాంధీతో కలిసి క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొనన్నారన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

స్వాతంత్రం కోసం విశేషంగా కృషి చేశారని వివరించారు. రాజకీయ రంగంలోనూ ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్ధంగా పని చేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రవేశపెట్టి శాశ్వతంగా ఆహార సమస్యకు పరిష్కారం చూపారన్నారు. కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె.రాజదిబోరా, సి పి ఓ శ్రీనివాసరావు, డిపిఓ రవికుమార్, పౌరసరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, పి.ఆర్. ఎస్ఈ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది, ఎస్సీ సంక్షేమ సాధికారత శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ప్రధాన కార్యాలయంలో..

భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి , అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాపు నాయకులు

ప్రజాశక్తి-గిద్దలూరు

నియోజకవర్గ కాపు సంఘం ముఖ్య నాయకులు శుక్రవారం టీడీపీ తీర్ధం పుచ్చు కున్నారు. గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులో గంగాభవాని కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, మరియు ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, కుమారుడు రాఘవరెడ్డి సమక్షంలో నియో జకవర్గ కాపు సంఘం కీలక నేత, కాపు సం ఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, మరియు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నియో జకవర్గంలోని కాపు సంఘం ముఖ్య నాయ కులు, 400 కాపు కుటుంబాలతో సహా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన కాపు నాయకులు రాస బాలుడు, సూరె కొండయ్య,రిటైర్డ్ సీఐ కొండయ్య, గోనుగుండ్ల బాల నరసయ్య, యల్లా శివ ప్రసాద్, కోటయ్య, క్రిష్ణ, సుబ్బారాయుడు, శివరంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తీర్ధం పుచ్చుకున్న కాపు నేతలు

ప్రచారం చేస్తున్న విజయ్‌కుమార్

తెల్లబాడులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని తెల్లబాడు గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి అభ్యర్థి బిఎన్.విజయ్‌కుమార్ హాజరై.. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం గురించి వివరించారు. సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు, అడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల రామాంజి, జనసేన బాలసుబ్రమణ్యం, యూనిట్ ఇంచార్జి మల్లిపెద్ది బాలకష్ణ, వడ్డెంపూడి శ్రీనివాసరావు, చలిచమరామాంజనేయులు, మల్లిపెద్ది రాజారావు, పవన్, భగవాన్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా..ఆదరించండి..

ఒంగోలులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఆర్ గౌస్ ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటానని, ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బిఆర్ గౌస్ తెలిపారు. దళితుల మైనారిటీల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగజ్జీవన్‌రామ్ 117 వ వర్ధంతి పురస్కరించుకొని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.ఆర్.గౌస్ ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్ ఎదురుగా ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆ తర్వాత జిల్లా ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి హాజరై ప్రసంగించారు అనంతరం ఇస్లాంపేటలోని మక్కా మదీనా మసీదుల్లో ప్రార్థనలు జరిపి ముస్లిం సోదరులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. బిఆర్ గౌస్ మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు దళితులు, మైనార్టీల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడి వారి అభివృద్ధిని కాంక్షించిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి.. అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కరిముల్లా ఖాన్, షేక్ రసూల్, ఒంగోలు నగర మైనార్టీల అధ్యక్షులు షేక్ రౌఫ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి కిషోర్, షేక్ అబ్దుల్, ఒంగోలు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడ్యోన్, ఎస్ ఎన్ పాడు అసెంబ్లీ అధ్యక్షులు గుత్తి రాజు పాల్గొన్నారు.

ప్రచారంలో బిఆర్.గౌస్

శింగరాయకొండలో ఇఫ్తార్ విందు

హాజరైన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

రంజాన్ నెల పురస్కరించుకొని శింగరాయ కొండ షాదీఖానాలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్య ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జనసేన ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రియాజ్ హాజరయ్యారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం షాదీ ఖానా ప్రాంగణంలో ప్రత్యేక సభ ఏర్పాటు చేసి ప్రసంగించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా హాజరయ్యారు.

ఇఫ్తార్ విందులో సత్య, స్వామి, మాగుంట

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు

ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

- ఎస్పీ వకుల్‌జిందాల్ - పార్శిల్, కొరియర్ కార్యాలయాల్లో సోదాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి కావాల్సిన అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ముందస్తు రక్షణ పరమైన చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీస్ సెంటర్ లను, ఆన్లైన్ డెలివరీ పాయింట్ లను జిల్లాలోని పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిర్వహిస్తున్న రికార్డులను, పార్సిల్ సామాగ్రిని, వస్తువులను పరిశీలించి, యాజమాన్యానికి విధులు నిర్వహించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని కోణాలలో పటిష్ట భద్రత పరమైన చర్యలను తీసుకుంటున్నామన్నారు. వాహనాల తనిఖీ, బైండోవర్ లు, సాయుధ దళాలతో ఫ్లాగ్ మార్చ్, గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా కొరియర్, పార్సిల్ ల ద్వారా కూడా అక్రమ నగదు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించే వస్తువులు, ప్రజలను ఆకర్షించడానికి ఉపయోగించే వస్తువులు రవాణా జరిగే అవకాశం ఉన్నది కనుక, ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలోని కొరియర్, పార్సిల్ కార్యాలయాలను ఈరోజు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు.

ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పార్సిల్ కార్యాలయాలు, కొరియర్ సర్వీస్ సెంటర్ లను, ఆన్లైన్ డెలివరీ పాయింట్ ల యాజమాన్యం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి పార్సిల్ ని తనిఖీ చేసిన తర్వాతే వాటిని రవాణా చేయాలన్నారు. ఎవరు ఎక్కడికి పార్సిల్ పంపిస్తున్నారు, పార్సిల్ పంపిస్తున్న వారి పూర్తి వివరాలు, పార్సిల్ చేసి పంపిస్తున్న సామాగ్రి ఏమిటి అను పూర్తి వివరాలను రికార్డులలో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నగదు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే వస్తువులు, ఇతర ఏవైనా అనుమానిత వస్తువులు రవాణా చేయవలసి వస్తే వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు.

పార్శిళ్లను తనిఖీ చేస్తున్న పోలీసులు

డీ హైడ్రేషన్‌కు గురికావొద్దు..

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

- చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో ఎండలు పెరుగుతుండటంతో శరీరం డిహైడ్రేషన్‌కు గురి కాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఇందుకోసం మంచినీరు ఎక్కువగా తాగాలని సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం నిర్వహణలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగానూ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్.శ్రీలత, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.